W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

26-4-2025



06

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే

## కఠిన చర్యలు

సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్పష్టం చేశారు. శుక్రవారం ఇల్లందు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.



03

రైతులకు భద్రత కల్పించేలా

## భూ భారతి చట్టం

వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శనివారం వైరా మండల కేంద్రంలోని కామిశెట్టి కల్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం- 2025 అవగాహనలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఆర్డీఓ నరసింహా రావు లు పాల్గొన్నారు.



02

## వరంగల్ సభకు వెల్లువలా రండి

ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతమధుసూదన్

ధాన్యం కొనుగోళ్లలో రాజకీయం.. మాజీ ఎమ్మెల్యే సండ్ర..

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయశుద్ధితో, చిత్తశుద్ధితో గాంధేయ మార్గంలో ఉద్యమం చేసి రాష్ట్ర ఏర్పాటును సాకారం చేశారని, 24 ఏళ్లలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కున్నారని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు.



07

# నయా ఫాసిస్టు విధానాలపై పోరాటం

బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే విద్యార్థి నేతలపై వేటు

- ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు వీపీ సాను
- జనం కోసం ప్రాణమిచ్చేవాడే నిజమైన హీరో
- సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి
- ఖమ్మంలో ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు

ఖమ్మం మహా

నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా భారత విద్యార్థి ఫెడరేషన్ అలుపెరుగని పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వీపీ సాను తెలిపారు. బీజేపీ, మోడీకి వ్యతిరేకంగా మాట్లాడిన విద్యార్థి నేతలను విద్యాలయాల నుంచి సస్పెన్షన్ చేస్తుందన్నారు. వేలాది మంది కోసం పోరాడేవాడే నిజమైన హీరో అని సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి అన్నారు. ఖమ్మంలో మూడు రోజులపాటు కొనసాగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం (సీతారాం ఏచూరి నగర్)లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్. మూర్తి అధ్యక్షతన శుక్రవారం ప్రారంభమయ్యాయి. దీని కి ముందు కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వీపీ సాను మాట్లాడారు. కాశ్మీర్లో పర్యాటకులపై దాడికి భద్రత వైఫల్యమే కారణమని పేర్కొన్నారు.



# కేసీఆర్‌ది ఆశయ-శుద్ధి

గాంధేయ మార్గంతో రాష్ట్రం సాకారం..

కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు..

వరంగల్‌లో జరుగనున్న బహిరంగసభను విజయవంతం చేయాలి

ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతమధుసూదన్..

ధాన్యం కొనుగోళ్లలో రాజకీయం.. మాజీ ఎమ్మెల్యే సండ్ర

బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలి.. మాజీ ఎమ్మెల్యే కందాళ..

## మోసపూరిత హామీలిచ్చిన కాంగ్రెస్..

పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అనేక పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలు నమ్మి ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారని, 16 నెలల పాలనలోనే కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పనిచేస్తుందని ప్రజలు ఇప్పుడు గుర్తుకు తెచ్చుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ముందుకుసాగాలంటే కేసీఆర్ రావాలే అని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ఆదివారం వరంగల్ జిల్లా లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, భవిష్యత్ కార్యాచరణపై కేసీఆర్ దిశానిర్దేశం చేయబోతున్నారని తెలిపారు.

**ఖమ్మం - మహా:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయశుద్ధితో, చిత్తశుద్ధితో గాంధేయమార్గంలో ఉద్యమం చేసి రాష్ట్ర ఏర్పాటును సాకారం చేశారని, 24 ఏళ్లలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కున్నారని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. ఆదివారం అనగా 27 ఏప్రిల్ న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలని సూచించారు. ముందుగా జమ్మూకాశ్మీర్లోని పహెల్గాంలో ఉగ్రదాడిలో మరణించినవారి కోసం మౌనం పాటించారు. తెలంగాణ బిడ్డల ఆకాంక్షలు నెరవేర్చేందుకు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనే లక్ష్యంగా కేసీఆర్ చూపిన పటిమ మరువరానిదని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీని స్థాపించి 25వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా, తెలంగాణ ఉద్యమానికి వేదికగా నిలిచిన వరంగల్ జిల్లాలో ఆదివారం రజతోత్సవ సభ జరుగుతుందని వెల్లడించారు. 24 సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ అనేక ఎత్తుపల్లాలను చూసిందని, గుప్పెడు మంది ఉద్యమకారులతో ముందుకుసాగిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆరోపించారు. జిల్లాలోని ఏ ప్రాంతానికి వెళ్లినా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ: ఆదివారం వరంగల్ లో జరుగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా నుంచి భారీ ఎత్తున ప్రజలు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు. మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వర రావు, బానోత్ చంద్రావతి, మాజీ డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, మాజీ ఖమ్మం రూరల్ జడ్పీటీసీ వర ప్రసాద్, కార్పొరేటర్ ఖమ్మం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ మరియు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, తదితరులు పాల్గొన్నారు.



## రైస్ మిల్లును సందర్శించిన పోలీస్ కమిషనర్

**నేలకొండపల్లి - మహా:** నేలకొండపల్లి మండలంలో గల జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) కేంద్రాన్ని, రాజేశ్వరపురం లోని అరుణచల రైస్ మిల్లును శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ధాన్యం, కొనుగోలు, ట్రాన్స్‌పోర్ట్, కాంటాలు, బిల్లులు తదితర అంశాలపై రైతులతో మాట్లాడారు. మిల్లర్లతో మాట్లాడారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, మిల్లర్లకు, అధికారులకు సూచించారు. దాన్యం కొనుగోలు నుండి రైస్ మిల్లులకు తరలింపు వరకు కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ సంజీవ్, ఎస్సై సంతోష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆరోహన్ 2025 టెక్నికల్ ఫెస్ట్





**ఖమ్మం - మహా:** ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో ఆరోహన్ 2025 పేరుతో టెక్నికల్ ఫెస్ట్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను జె.యన్.టి.యు. రిటైర్డ్ ప్రొఫెసర్ కె.యమ్. లక్ష్మణరావు, టెక్స్ సై సి.ఈ. ఒ. బత్తినేని స్వాతి, టాస్క్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య, కళాశాల చైర్మన్ గుండాల కృష్ణలతో కలిసి జ్యోతి ప్రజ్వలన కావించి ప్రారంబించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కృతిమ మేధస్సు అన్ని రంగాలలో చొచ్చుకు పోతుందని కావున ఏ.ఐ.పై విద్యార్థులకు పూర్తి అవగాహన అవసరం అని దానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలు ఏ.ఐ. ఆధారితముగా మలుచుకుంటే ఉజ్వల భవిష్యత్తు వారి సొందమవుతుందని తెలిపారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు నూతన అవకాశాల కల్పనలో భాగంగా ఇన్ ఫోసిస్, ఐ.బి.యమ్. టాస్క్, ఐ.సి.టి. అకాడమి, మాంగో డిబి, హనీవెల్ తదితర ప్రముఖ కంపెనీలతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులకు సాంకేతిక శిక్షణ తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహనా కల్పించటం కోసం ఇటివంటి కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన బత్తినేని స్వాతి మాట్లాడుతూ తాను యస్.బి.ఐ.టి కళాశాల పూర్వ విద్యార్థిని అని ఇప్పుడు ఈ కార్యక్రమానికి అతిథిగా రావడం ఆనందంగా ఉందన్నారు. యస్.బి.ఐ.టి విద్యార్థులు కమ్యూనికేషన్, సాంకేతిక విషయాలలో చాలా నైపుణ్యం కలవారని అన్నారు. టాస్క్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య మాట్లాడుతూ యస్.బి.ఐ.టి విద్యార్థులు ఎక్కువ మంది నూతన సాంకేతిక ఆవిష్కరణలలో దేశంలోనే అగ్ర స్థానంలో ఉన్నారని ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు పాల్గొన్నారు



## ఎంపీ వద్దిరాజు పిలుపు

**ఖమ్మం - మహా:** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)రజతోత్సవాల సందర్భంగా ఈనెల 27వతేదీన హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే భారీ బహిరంగసభకు పెద్ద సంఖ్యలో తరలి రావలసిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో మన తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను చూసి చలించిపోయి డిప్యూటీ స్పీకర్ పదవిని తృణప్రాయంగా త్యజించి పార్టీని స్థాపించి ప్రజలకు కొండంత ధైర్యాన్నిచ్చిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు గొప్ప నాయకుడని ఎంపీ రవిచంద్ర అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మహా కుంభమేళకు దండు కట్టిన మాదిరిగా గులాబీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తెలంగాణవాదులు, ఉద్యమకారులు,అన్ని వర్గాల ప్రజలు తండోపతండాలుగా చేరుకుని మహానేత కేసీఆర్ గారికి అపూర్వ స్వాగతం పలుకుదామని,ఆయన నాయకత్వాన్ని మరింత శక్తివంతం చేద్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.



# రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం

## వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

**వైరా - మహా:** భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శనివారం వైరా మండల కేంద్రంలోని కామిశెట్టి కల్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం- 2025 పై అవగాహన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఆర్డీఓ నరసింహా రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాజకీయాల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది కాదని, రైతాంగానికి భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు. భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు అప్పగించిందని, నేడు ఆ రికార్డులను భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. గతంలో ఉన్న విఆర్ఓ వ్యవస్థ, అనుభవ దారు కాలం మళ్ళీ వస్తుందని, ఎప్పుడైనా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు కూడా తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ జి. నరసింహా రావు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల తహసీల్దార్ కే.వి. శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ సరస్వతి, వ్యవసాయ శాఖ అధికారిణి కరుణ శ్రీ, మునిసిపల్ కమీషనర్ వేణు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### తప్పనిసరిగా భూమి సర్వే

వారసత్వం, వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యుటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.

## యశోద హాస్పిటల్‌లో అరుదైన వైద్య చికిత్స

**ఖమ్మం - మహా:** ఖమ్మం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ సోమాజిగూడ బ్రాంచ్ డాక్టర్ విశ్వేశ్వరరావు బాల సుబ్రహ్మణ్యం ట ఎండీ , డిఎన్ బి , డిఎం పల్మోనాలజీ – గోల్డ్ మెడల్ , ఫెలోషిప్ ఇన్ స్లీప్ మెడిసిన్ గోల్డ్ మెడలిస్ట్ , ఫెలోషిప్ ఇన్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ మలేషియా ఊ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు నుండి సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో సీనియర్ కన్సలెంట్ పరివాలిస్ట్ గా ఉన్నారని ఖమ్మం నుండి మూడు నెలల క్రితం వెంకట రాములు అనే పేషంట్ కడుపులో బాగా రక్తం వచ్చి సీరియస్ కండిషన్ లో రావడం జరిగిందని వెంటనే ప్రోపోస్కోప్ టెస్టింగ్ చేసామని ఇది చాలా అడ్వాన్స్ వ్యాలీబుల్ . ఈ ప్రోపోస్కోప్ టెస్టింగ్ కడుపులో ఎక్కువగా ఎక్కడ నుండి రక్తం వస్తుందో ఆ స్పాట్ ని ఐడెంటి చేస్తుంది . అలా గుర్తించడం వల్ల రక్తం ఎక్కువ రాకుండా కంట్రోల్ చేయవచ్చు . ఇది చాలా అడ్వాన్స్ . కంట్రోల్ చేసిన తర్వాతకి రక్త పరీక్షలు చెయ్యగా ఆటో యూమీ నుండి రక్తం వచ్చిందని తెలిసింది . కోటిలో ఒకరికి అలా వస్తదని అన్నారు . దీనిని శరీరం ఐడెంటి చేయలేదు . చాలామంది దగ్గు వచ్చినప్పుడు నోట్లో నుండి రక్తం వస్తే అది క్యాన్సర్ , లంగ్స్ ప్రాబ్లం , టీబి అని అనుకుంటారు . కానీ ఇది అలాంటిది కాదు . సహజంగా మెజార్టీ పేషంట్ ఆక్షన్ శాతం తగ్గి మెంతిలేటర్ పై ఉంటాడు . ప్రజెంట్ మా దగ్గరకు వచ్చిన పేషెంటు కు రక్తం రావడం తగ్గిందని కండిషన్ బాగానే ఉందని అబ్జర్వేషన్ లో ఉంచామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ సోమాజిగూడ బ్రాంచ్ కార్పొరేట్ రిలేషన్షిప్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీధర్ రావు , మేనేజ్మెంట్ బాలకృష్ణ పాల్గొన్నారు .



## ఏప్రిల్ 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్

**ఖమ్మం, ఏప్రిల్ -25, మహా:** ఏప్రిల్ 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ శుక్రవారం తెలిపారు. తెలంగాణ మోడల్ స్కూల్ లలో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాలు, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఏప్రిల్ 27న నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షల కేంద్రాల సమీపంలో గల ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాప్ లకు 200 మీటర్ల రేడియస్ లో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని అన్నారు. ఏప్రిల్ 27న ఉదయం 8.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఈ సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటానికి వీలు లేదని, ఎవరైనా ఈ ఆదేశాలను అతిక్రమిస్తే సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ పేర్కొన్నారు.




# జియస్టీ బిల్లులు లేని విచ్చలవిడి వ్యాపారాలు

**రోజుకో ధర - నాణ్యత కొరత**

**నో వే బిల్స్ చెస్ బిల్స్**

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ**

**రేట్ల పట్టికలు ఉండవు**

కొన్ని వ్యాపారాలకు ప్రతిరోజు ధరల పట్టిక ను ప్రదర్శనగా ఉంచాల్సి ఉంది. ఎప్పటి ధరలను అప్పుడు ప్రకటిస్తూ వినియోగదారుల కు తెలపాలి.కాని అటువంటి నిబంధనలను ప్రక్కన పెట్టి అందిన కాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు బాగా వినిపిస్తున్నాయి.

**అధికారులు చర్యలు చేపట్టాలి**

తూనికలు,కొలతలు అధికారులు నుండి సేల్స్ టాక్స్, జియస్టీ, క్వాలిటీ కంట్రోల్, ఫుడ్ సేఫ్టీ తదితర అధికారులు పర్యవేక్షణ చేయాలని పలువురు కోరుతున్నారు.

**దమ్మపేట ,ఏప్రిల్ 25 మహా:** దమ్మపేట పట్టణ కేంద్రం తో పాటుగా మండలం లో ఉన్న వివిద వర్తక ,వాణిజ్య వ్యాపారులు చేస్తున్న అక్రమ వ్యాపారాలపై అధికారులు కన్నెతి చూడటం మానేశారు. ప్రతిరోజు లక్షల రూపాయల టర్నోవర్ జరుగుతున్న ప్పటికి విజిలెన్స్ అధికారులు , సేల్స్ టాక్స్ అధికారులు ఇటువైపు కనీసం పర్యటన చేయడం లేదంటే ,అసలు ఈ జిల్లాలో అధికారులు ఉన్నారా ..? లేదా..? అని స్థానికులలో పలు అనుమానాలు లేవనెత్తుతు న్నాయి. ఎందుకంటే మండలంలో ఉన్న అనేక వ్యాపార దుకాణాల లో జరిగే క్రయ ,విక్రయ లావాదేవిలకు ఎటువంటి రశీదులు ఉండవు. పైగా విక్రయించే సమయంలో ఏ ధర పడితే ఆధర చెప్పేస్తూ అమాయకులను అడ్డంగా దోచుకుంటున్నరనే ఆరోపణలు తరచుగా వినిపిస్తున్నాయి.

**జియస్టీ ఉండదు..**

ఎన్ని వేల రూపాయల వ్యాపారం చేసిన గానీ వాటికి వినియోగదారునికి బిల్లును మాత్రం ఇవ్వకుండా అందిన కాడికి దండంకుంటున్నారనే ఆరోపణలున్నాయి. రోజు రోజుకు ధరలలో వ్యత్యాసాలు చూపుతూ దగా చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు.

## పామాయిల్ తోటలు పరిశీలించిన జంగా రాఘవరెడ్డి

**దమ్మపేట ,ఏప్రిల్25-మహా:** స్థానిక మండల పరిదిలోని జగ్గారం పంచాయతీ ,చెన్నువారిగూడెం లో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పర్యటించారు. గుర్వాయిగూడెం గ్రామానికి చెందిన గిరిజన రైతు కారం శ్రీరాములు పామాయిల్ తోటలో శాస్త్రవేత్తలతో కలిసి చైర్మన్ పరిశీలించారు. కాపుకు రాని పామాయిల్ మొక్కల తీరును పరిశీలించి ,నర్సరీ లోనే ఎదుగుదల సమయంలో మార్పులు



సంభవించి ఉండవచ్చు ననే అనుమానం వ్యక్తం చేశారు. అంతేగాక పామాయిల్ మొక్కల నుండి గెలల దిగుబడి తగు విధంగా రావడం లేదని రైతులు తెలపగా , జన్యుపరమైన లోపమా...? నర్సరీ లో పెంపకం లోపమా....? విత్తన లోపమా...? అనే అంశాలను ఆయిల్ ఫెడ్ సంస్థ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు.కార్యక్రమంలో గిరిజన రైతు కారం శ్రీరాములు ,మడివి బాలరాజు , సోయం ఎర్రప్ప ,కృష్ణ మూర్తి, సోయం వీరస్వామి , తుమ్మూరు ఉమామహేశ్వరరెడ్డి ,కొక్కెరపాటి పుల్లయ్య ,చెలికాని సూరిబాబు ఉన్నారు.

## రైతులు ప్రతి ఒక్కరు భూసార పరీక్షలు చేపట్టాలి




**కూసుమంచి, ఏప్రిల్ 25, మహా:** కూసుమంచి మండలంలోని గైగొల్లపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ, డిజిటల్ గ్రీన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షల ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, భూసార పరీక్షను నిర్వహించి విశ్లేషణ పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ భూసార పరీక్షలను ప్రతి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పనిసరిగా చేయించుకోవాలని ఈ విధంగా చేయించుకోవడం వల్ల మన భూమిలో పోషక విలువలు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుందని దానినిబట్టి అదనంగా ఏ మోతాదులో పోషకాలను అందించాలి, ఏ ఎరువులను ఎంత మేర వాడాలి అన్నది తెలుస్తుందని వివరించారు. డిజిటల్ గ్రీన్ సంస్థ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలలో భూసార పరీక్షలు నిర్వహించబడతాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని భూసార పరీక్ష యొక్క విశ్లేషణ పత్రాన్ని 15 నిమిషాల్లో రైతుకు అందజేస్తామని డిజిటల్ గ్రీన్ సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ జ్యోతి తెలిపారు. అనంతరం డిజిటల్ గ్రీన్లీడ్ కోఆర్డినేటర్ యశోద మాట్లాడుతూ ఈ భూసార పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయిరాం మరియు రైతులు పాల్గొన్నారు.

## హిందువులపై ఉగ్రవాదులు చేసిన దాడి అమానుషం



**దమ్మపేట మహా :** కశ్మీర్ లో గత రెండురోజుల క్రితం జరిగిన ఉగ్రదాడిలో హిందువులు ను అన్యాయంగా చిత్రహింసలకు గురిచేసి ,అమాయకులపై విచక్షణా రహితంగా కాల్పులు జరపడాన్ని మందలపల్లి మసీదు కమిటీ శుక్రవారం తీవ్రంగా ఖండించింది. ముష్కరులు చేసిన కిరాతకాన్ని మసీద్ ఏ ఇబ్రహీం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి శుక్రవారం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.నమాజ్ సమయంలో రెండు నిమిషాలు పాటు మౌనం పాటించి మృతుల కుటుంబాలకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు.వారి కుటుంబాలకు ఆ అల్లాహ్ దయ అన్ని సమయాలలో పూర్తిగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మసీద్ ఇమామ్ ఇనాముల్ హక్ , మసీద్ సదర్ అజీమ్ , మాజీ సదర్ సుబాని (బుడే ), మస్తాన్ ,సైదా , సయ్యద్ అహ్మద్ రశీద్ ,మీరా ,దస్తగిరి ,అమీర్ జానీ ,అల్లాబక్ష్ ,తదితరులు ఉన్నారు.

## వడదెబ్బకు వ్యక్తి మృతి



**వైరా - మహా:** వైరా నియోజకవర్గానికి చెందిన బ్రాహ్మణపల్లి గ్రామం 7వ వార్డుకు చెందిన గొరుముచ్చు స్వామి వాడదెబ్బ తగిలి దురదృష్టవశాత్తు మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ స్వయంగా వెళ్లి ఘనంగా నివాళులర్పించగా, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ , వైరా టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదునూరి సీతారాములు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు శీలం వెంకట నర్సిరెడ్డి, కట్ల రంగారావు, పణితి శ్రీనివాస్ రావు, కట్ల సంతోష్, వేల్పుల మైకేల్, బీడీకే రత్నం, పణితి శాంతయ్య, అల్లు భూషణం, దొడ్డ శౌరి, పణితి వెంకటేశ్వర్లు నివాళులర్పించారు.

## రెవెన్యూమంత్రి పేరిట వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

**ఖమ్మం - మహాల:** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( వయస్సు 34), మచ్చ సురేష్ ( వయస్సు 30) హైదరాబాద్ నాగోల్‌లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పిఎలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుండి తన పిఎలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072 / 040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

FOLLOW: @ANNTELUGU
26-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# 'స్ఫూర్తి' సేవలు ప్రశంసనీయం



**కామేపల్లి - మహా:** విద్యారంగంలో 'స్ఫూర్తి ఫౌండేషన్' అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లాలోని కామేపల్లికి చెందిన పేద విద్యార్థి తేజవత్ శ్రీనివాస్, కాన్పూర్ ఐఐటి లో విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందగా, ఆర్థిక పరిస్థితి కారణంగా ఆ కోర్సు చదివే అవకాశం లేకుండా పోవడంతో, అతని తల్లిదండ్రులు ఖమ్మంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే పరిష్కృతి కార్యక్రమానికి వెళ్లి అధికారులకు తన ఆవేదన తెలిపారు. ఆవేదన విన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సదరు విద్యార్థికి ఆర్థిక సాయం విషయమై జిల్లా విద్యాశాఖ సీఎంఓ రాజశేఖర్ కు బాధ్యతను అప్పగించారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ భారీగా తరలండి



**కామేపల్లి ఏప్రిల్ 25 - మహా:** వరంగల్ లో ఈనెల 27వ జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాది గా తరలిరావాలని మండల బిఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశం పిలుపునిచ్చింది. శుక్రవారం మండలంలోని జాస్తిపల్లి గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో, ఆ పార్టీ జిల్లా నాయకులు అచ్చయ్య, మూడు కృష్ణ ప్రసాద్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 15 నెలల పాలన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. ఈ సభకు గ్రామ గ్రామాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు,ఈ సమావేశంలో ఆ పార్టీ మండల నాయకులు వడియాల కృష్ణారెడ్డి, సామ మోహన్ రెడ్డి,తూము బాబు ,ఆదూరి ప్రసాద్, చిప్పులపల్లి శ్రీనివాస్, గుజ్జర్లపూడి సత్యనారాయణ, పగడారపు రామ్మూర్తి, బట్టు శంకర్, రాంబాబు, శెట్టి సంతోష రావు, ముత్యం రామకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బిఆర్ఎస్ బహిరంగ సభకు తరలిపోదాం



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25 (మహా):** ఈ నెల 27 న వరంగల్లులో జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభకు కొత్తగూడెం నియోజకవర్గం నుండి వేలాదిమంది తరలిరావాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ బి ఆర్ ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. బి ఆర్ ఎస్ రజతోత్సవాలను విజయవంతం చేసేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో వనమా రాఘవ మాట్లాడుతూ, ఎంతమంది కుట్రలు, కుతంత్రాలు పన్నినా తెలంగాణను సాధించిన త్యాగశీలి కెసిఆర్ మాత్రమేనని కెసిఆర్ తెలంగాణకు రక్ష అని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు హామీలను తుంగలోతొక్కి మాటల గారడీలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని, పది లక్షల మందితో వరంగల్ సభ మునుపు ఎప్పుడూ జరగని సభగా గుర్తింపు పొందుతుందని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం లోకి రావటం, కేసీఆర్ ముఖ్యమంత్రిగా కావడం ఖాయమని అన్నారు..ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, మాజీ ఉర్దుఘర్ ఛైర్మెన్ అన్వర్ పాషా, సర్పంచ్ తాడూరి రజాక్, మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, కనకరాజు, కోళ్ల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ పాండ్స్ ద్వారా భూగర్భ జలాల అభివృద్ధి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25 (మహా):** వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్స్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితోపాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చంద్రుగొండ పర్యటనలో భాగంగా స్థానికంగా ఉపాధి హామీ పథకం లో రైతు చేపల మడుగు తిరుపతి వ్యవసాయ క్షేత్రంలో 20/20 విస్తీర్ణంలో సుమారు రెండు లక్షల 25 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో ఈ ఫామ్ పౌండ్ నిర్మాణాలు కచ్చితంగా చేపట్టాలని దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ ఫామ్ పాండ్ లద్వారా చేపల పెంపకం చేపట్టి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చంద్రుగొండ తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాల సాధనకే బీజేపీ ప్రయాణం

**అంబేద్కర్ చూపిన మార్గమే దేశ భవిష్యత్‌కి దీపం**

**దళిత చైతన్యానికి నూతన దిక్సూచి**

**అంబేద్కర్ సిద్ధాంతాలపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కిషోర్ రెడ్డి**

**జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆత్మీయ సందేశాలు**

**ఖమ్మం, మహా:** భారత దేశ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం కేవలం ఒక మనిషి బయోగ్రఫీ కాదు ఀ అది ఒక ఉద్యమం. ఆయన ఆత్మవిశ్వాసం, విద్యాధికారం, సమానత్వం పట్ల నిబద్ధత ఈ దేశపు సామాజిక నిర్మాణాన్ని ఆధునిక దశకు చేర్చిందనీ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కిషోర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఖమ్మం పట్టణంలోని రత్న గార్డెన్స్‌లో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను రాజకీయంగా కొనసాగిస్తూ, దళిత సమాజాన్ని ప్రధాన వర్గంగా గుర్తించాల్సిన సమయం వచ్చిందని బీజేపీ నాయకులు స్పష్టంగా ప్రకటించారు. ఆయన చూపిన మార్గమే దేశ భవిష్యత్‌కి మార్గదర్శి అని, బీజేపీ పార్టీ సైతం అదే ధ్యేయంతో నడుస్తోందని వారు అభిప్రాయపడ్డారు.

అంతే కాకుండా అంబేద్కర్ ఆలోచనలే నేటి భారత శాసన వ్యవస్థకి ప్రాణం. ఆయన లేకపోయుంటే దేశంలో సామాజిక న్యాయం అనే పదం వినిపించేదే కాదు. బీజేపీకి అంబేద్కర్ ఆశయాలపై అమితమైన గౌరవం ఉంది. మోదీ నేటికీ వారి స్థూపాలను అభివృద్ధి చేస్తూ, 'పంచతీర్థ' ప్రాజెక్ట్ ద్వారా ప్రపంచానికి ఆయన గొప్పతనాన్ని చాటుతున్నారు," అని గర్వంగా వెల్లడించారు.

"విద్య, ఉద్యమం, రాజకీయం %–% ఈ మూడు పదాలతో అంబేద్కర్ జీవితం వర్ణించవచ్చు. ఆయన ఒక వ్యక్తి కాదు ఒక నిత్య చైతన్యం. బీజేపీ దళితులకు కేవలం ఓట్లు అడిగే పార్టీ కాదు, వారు జీవించేందుకు అవకాశాలు కల్పించే పార్టీ. అంబేద్కర్ కలల సమాజం కోసం మేము విధేయతతో కృషి చేస్తాము," అని వారు స్పష్టం చేశారు. అదేవిధంగా "నేటి యువతకు అంబేద్కర్ జీవితం ఒక పాఠశాల. బీజేపీ ఎస్సీ మోర్చా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అంబేద్కర్ గ్రంథాలపై పోటీలు, బౌద్ధ సాహిత్య ప్రదర్శనలు, సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నాం. సామాజిక సేవే మాకు అసలైన మహాయజ్ఞం," అని పేర్కొన్నారు. "ఇప్పటికీ కొన్ని వర్గాలు అంబేద్కర్ గౌరవాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నాయి. కానీ బీజేపీ మాత్రం ఆయన్ని దేశభక్తిగా, సమానత్వ పురస్కర్తగా చూస్తుంది. మేము ఆయనను ఓ ఓటు బ్యాంకుగా కాదు, ఓ మార్గదర్శిగా చూస్తాం," అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సుదర్శన్ , ఖమ్మం జిల్లా పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు , నున్న రవికుమార్ ,ఆల్లిక అంజయ్య , రవి రాథోడ్ ,వీజా రెడ్డి , సుబ్బారావు, గుప్తా , బెనర్జీ , రేగన్ ప్రతాప్, వేరెల్లి రాజేష్, కందుల శ్రీకాంత్, ఉష , సరస్వతి ,ఏలూరు నాగేశ్వరావు , బిజెపి రాష్ట్ర జిల్లా దళిత సామాజిక వర్గ పెద్దలు పాల్గొన్నారు.

# మేడే లోపు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచండి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25 (మహా):** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని ప్రధాన డిమాండ్ తో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జె. ఎ. సి సమావేశాన్ని సిఐటియు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం కరుణాకర్ అధ్యక్షత వహించగా జేఏసీ నాయకులు పాల్గొని మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద భారీ నిరసన దీక్ష మహా ధర్నాను నిర్వహించాలని చేసిన నాయకత్వం ఉమ్మడిగా కలిసి నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, అనేకసార్లు సింగరేణి యాజమాన్యానికి, ప్రభుత్వానికి, కోల్ బెల్ట్ ఏరియా శాసనసభ్యులకు, ప్రజా ప్రతినిధులకు, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని కోరుతూ ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ జీతాలు పెంచకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. ప్రపంచ కార్మికుల పండగ అయిన మేడే సందర్భంగా సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. వేతనాల పెంపుదల కోసం టీజెఎస్ నాయకులు మరియు ఎం. ఎల్. సి కోదండరాం మరియు కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ గార్ల సహకారంతో వారి సమక్షంలో హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సి ఎం. డి ఎన్ బలరాం నాయక్ గారిని జె. ఎ. సి ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేసి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు మరియు ఇతర సమస్యలపై చర్చించి నెల రోజులు కావస్తున్నా సరైన సమాధానం కార్మిక వర్గానికి నాయకులకు చెప్పలేదని వారన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు నాయకులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డి వీరన్న, ఎస్.కె యాకోబ్ షావలి, ఎండి రాసుద్దీన్, గడిపల్లి కృష్ణ ప్రసాద్, ఎం కరుణాకర్, బాబు, సంజీవ్, భూక్య రమేష్ ,రామ్ సింగ్ పాల్గొన్నారు



# ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

## ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్పష్టం చేశారు. శుక్రవారం ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను తెలుసుకుని తక్షణమే విచారణ చేపట్టి న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్ళు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలన్నారు. బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే వ్యక్తులను గుర్తించి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇల్లందు డిఎస్పి చంద్రభాను,సిఐ సత్యనారాయణ,ఎస్సై శ్రీనివాసరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కట్నం ముందు ప్రేమ శూన్యం!

## ఖమ్మంలో ప్రేమ పెళ్లికి పెద్ద బ్రేక్

**పాలేరు - మహా:** ఒకప్పుడు ప్రేమ పెళ్లికి పెద్దలను ఒప్పించడమే ఓ విజయగాధగా పరిగణించేవాళ్లు. పెద్దల సమ్మతితో వివాహం జరిగిందంటే అది రెండు హృదయాల విజయోత్సవంగా భావించేవారు. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయి. ప్రేమించుకున్న అమ్మాయిని పెళ్లి చేసుకునేందుకు యువకుడు ఎదురు చూస్తున్నాడు అనిపిస్తే, అసలు విషయం వేరే. కట్నం వస్తేనే ప్రేమకి శుభముహూర్తం ఉంది! నేటి సమాజంలో ప్రేమకు దారిగా మారిన బంధం, కట్నం అనే వ్యాపారపు దారిలో తూలి పడిపోతున్నదంటే ఆశ్చర్యం కాదు. ఖమ్మం జిల్లాలో చోటుచేసుకున్న ఓ ఘటన %-% ప్రేమ ఎంత బలహీనంగా మారిందో, కట్నం ఎంత పటిష్ఠంగా నిలిచిందో కళ్ళకు కట్టినట్టు చూపిస్తోంది. “ప్రేమ బంధం.. లావాదేవీ కాదు. కానీ కట్న సంస్కృతి ప్రేమను కూడ బిల్లుగా మార్చేస్తోంది.”

### పెళ్లికి ముందే డబ్బు.. ముహూర్తాన మరిన్ని డిమాండ్లు!

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని రెండు వేర్వేరు గ్రామాల యువతి–యువకులు గత కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. వారిద్దరూ పెద్దలను ఒప్పించి పెళ్లికి సిద్ధమయ్యారు. వధువు తల్లిదండ్రులు ముందస్తుగా కొంత నగదు, ఒక ఎకరం భూమి వరకట్నంగా ఇవ్వనున్నట్లు అంగీకరించారు. అందులో కొంత నగదు కూడా వరుడికి పెళ్లికి ముందే అందించారు. అంతా సజావుగానే సాగుతున్నట్లు కనిపించింది. అయితే పెళ్లి రోజున, పొరుగు జిల్లాలోని ఓ ప్రసిద్ధ ఆలయంలో శుభముహూర్తానికి వేడుకలు మొదలయ్యాయి. జీలకర్ర బెల్లం వేయ్యాల్సిన సమయంలో వరుడు ఊహించని రీతిలో డిమాండ్లు పెట్టాడు. మిగిలిన నగదు ఎప్పుడు ఇస్తారో స్పష్టత ఇవ్వాలని, పైగా ఎకరం భూమిని హస్తాంతరపత్రంగా రాసి ఇప్పించాలని వధువు బంధువుల సమక్షంలోనే డిమాండ్ చేశాడు. ఇదేంటి పెళ్లి సమయంలో ఇటువంటి డిమాండ్‌లా అని ఆశ్చర్యపోయిన వధువు తరం పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి రెండు కుటుంబాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని, పెళ్లే నిలిచిపోయింది.

## సిఐగా భాధ్యతలు చేపట్టిన నాగరాజు

**మహా భద్రాచలం:** భద్రాచలం సి ఐ గా మండేపల్లి నాగరాజు శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. గతంలో సి ఐ గా విధులు నిర్వహించిన బర్పాటి రమేష్ పై అవినీతి ఆరోపణలు రావడంతో ఏ సి బి అధికారులు అరెస్ట్ చేయడంతో గత కొన్ని రోజులుగా భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్లో సి ఐ పోస్ట్ ఖాళీగానే ఉంది. బదిలీలలో భాగంగా మండేపల్లి నాగరాజును భద్రాచలం సి ఐ గా నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో నాగరాజు భాధ్యతలు చేపట్టారు.



## పర్యాటక హిందువులపై దాడి పైశాచికం

**దమ్మపేట ,ఏప్రిల్25- మహా :** పహల్గావ్ ఉగ్రదాడిలో అమాయక పర్యాటక హిందువులపై ముష్కరులు చేసిన దాడి పైశాచికంగా ఉందని గిరిజన నాయకులు కారం శ్రీరాములు అన్నారు. చెన్నువారిగూడెం లో గురువారం రాత్రి చెగువేర యూత్ ఆధ్వర్యంలో చేసిన క్రొవ్వొత్తుల నిరసన ర్యాలీ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులపై చేసిన మతోన్మాద దాడులు ,పాశవికంగా చేసిన కాల్పులు దేశంలో శాంతి భద్రత తలకు ముప్పు కలిగించే విధంగా ఉన్నాయని అన్నారు. దాడిలో మృతి చెఃదిన కుటుంబాలకు ఆత్మశాంతి కలగాలని , దేశ ప్రజలంతా ఐక్యంగా నిలబడి శాంతి భద్రతల ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో యూత్ అద్యక్షులు కారం వసంతరావు , ఉపాద్యక్షులు మడకం నరసింహారావు , జగ్గారం మాజీ ప్రెశిడెంట్ ఊకే వెంకటేశ్వరరావు ,మడివి బాలరాజు ,సోయం వీరస్వామి తదితరులు ఉన్నారు.



## సామూహిక ఉపనయనం

**మహా భద్రాచలం:** బ్రాహ్మణ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్, బ్రాహ్మణ ఐక్య వేదిక ఆధ్వర్యంలో మే 4 వ తేదీన సామూహిక ఉపనయములు, వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పలివెల సాంబశివారావు, రామావజుల రవికుమార్,హరిరాం ప్రసాద్,పి వి రామచంద్ర రావు, కే వి ఎస్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం పుణ్యక్షేత్రం లోని అంబా సత్రం నందు ఉదయం 7.11 గంటలకు సామూహిక ఉపనయనం, మధ్యాహ్నం 3 గంటల నుండి వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ను బ్రాహ్మణ సోదరులు ఉపయోగించుకోవాలని కోరారు.



## ముష్కరుల దాడిలో మరణించిన వారికి రామాలయం ఉద్యోగుల సంతాపం

**మహా భద్రాచలం:** పెహల్గాంలో ముష్కరుల దాడిలో మరణించిన వారికి భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పరిపాలన, వైదిక సిబ్బంది సంతాపం ప్రకటించారు. శనివారం భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మృతుల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.



# క్రీడాప్రాంగణం కొరకు స్థల పరిశీలన

**మహా భద్రాచలం:** వివిధ క్రీడలలో ప్రావీణ్యం ఉండి సరైన క్రీడా స్థలాలు లేక యువతీ యువకులు క్రీడల పట్ల మక్కువ చూపలేకపోతున్నారని తప్పనిసరిగా భద్రాచలం పట్టణంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు భద్రాచలం పట్టణంలోని సుందరయ్య నగర్ లోని డి ఆర్ సి సి పక్కన ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల నుంచి మొదలుకొని పల్లెల వరకు ఎక్కడ చూసినా ఖాళీగా ఉన్న ప్రదేశాలలో పిల్లలు సరదాగా ఆటలాడుకుంటూ కనిపిస్తారని, కానీ భద్రాచలంలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతీ యువకులు చాలామంది ఉన్న వారు ఆటలు ఆడుకోవడానికి సరైన క్రీడా ప్రాంగణాలు లేకపోవడం వలన ఎంతోమంది క్రీడాకారులు నిరుత్సాహానికి గురి అవుతున్నారని అన్నారు. క్రీడాకారులను దృష్టిలో పెట్టుకొని సుందరయ్య నగర్ లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని క్రీడా ప్రాంగణానికి అనువుగా ఉన్నది లేనిది సంబంధిత రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకొని తప్పనిసరిగా స్టేడియం ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.



# మలేరియా నివారణకు కృషి

**ముదిగొండ ఏప్రిల్ 25 మహా:** మలేరియా నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిహెచ్సి వైద్యాధికారి అంకం అరుణాదేవి అన్నారు.ప్రపంచ మలేరియా దినోత్సవం ముదిగొండ పిహెచ్సిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.మలేరియాపై అవగాహన పెంచుతూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం వైద్యాధికారి అంకం అరుణాదేవి మాట్లాడుతూ మలేరియా అంతం మనతోనే సాధ్యమన్నారు. మరల వనరులు చేకూర్చు,మరలా కొత్తగా ఆలోచించు!మరలా ఉత్తేజం పొందాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడ్ ను పాటించాలన్నారు. డబ్ల్యూహెచ్ఓ పిలుపు మేరకు 2030 నాటికీ మలేరియా నిర్మూలనకు కలిసి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ మధుసూదనరావు, పిహెచ్ఎన్ రాణి,సూపర్వైజర్స్ లత,పద్మావతి స్టాఫ్ నర్సు నాగరాజుకుమారి,రత్నకుమారి, ఏఎన్ఎంలు వసంత,మమతకుమారి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# ఉగ్రవాదులది దేశ సమైక్యతను దెబ్బతీసే కుట్ర

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25 (మహా):** పెహల్గాంలో జరిగిన పాక్ ప్రేరేపిత ఉగ్రదాడి భారతదేశ సమగ్రత, సమైక్యతను, మత సామరస్యాన్ని దెబ్బతీసే కుట్రని, ఈ కుట్రలను సమిష్టిగా తిప్పికొట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఉర్దూ ఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, ఆళ్ల మురళి అన్నారు. పెహల్గాంలో యాత్రికులపై జరుగిన టెర్రరిస్టుల దాడికి నిరసనగా, మృతులకు నివాళులర్పిస్తూ కొత్తగూడెం ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్వే స్టేషన్ సెంటర్లో మానవాహారం నిర్మించి మృతులకు నివాళు లర్పించారు. కార్యక్రమంలో జేఏసీ ఉమర్ ఫరూక్, అబ్దుల్ రబ్, ఎండి షరీఫ్, ఎండి అబిద్, అమీర్ ఖాద్రి, జావేద్, ఎండి అయూబ్, అన్వర్, బాబు జానీ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం ఏరియా జిఎంకు వినతిపత్రం

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25 (మహా):** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిబిజికెఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసానా వీరభద్రం, కొత్తగూడ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య టిబిజికెఎస్ యూనియన్ కార్మిక నాయకులు కొత్తగూడెం ఏరియా జిఎం శాలెం రాజు వినతి పత్రం అందజేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన భోగ్గు గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృత పరచడం, సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు, సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దు, సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయుట గురించి, రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలనే వంటి డిమాండ్లతో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సంయుక్త కార్యదర్శి వశికర్ల కిరణ్ యూనియన్ సెంట్రల్ కమిటీ సభ్యులు, కాగితపు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# నయా ఫాసిస్టు విధానాలపై పోరాటం

- బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే విద్యార్థి నేతలపై వేటు
- ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు వీపీ సాను
- జనం కోసం ప్రాణమిచ్చేవాడే నిజమైన హీరో
- సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి
- ఖమ్మంలో ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు

## పోరాటాలకు ఏకైక మార్గం చైతన్యం: మాదాల రవి

పోరాటాలకు చైతన్యం ఏకైక మార్గమని సినీ నటుడు, నిర్మాత డాక్టర్ మాదాల రవి అన్నారు. అభ్యుదయ శక్తులు ఐక్యం కావాలని, వామపక్షాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. పోరాటాల ఖిల్లా ఖమ్మం జిల్లాకు రెడ్ సెల్యూట్ అంటూ ఉపన్యాసాన్ని ప్రారంభించారు. చదువు ఎందుకు? చదువు ఎందుకు?? చదువు ఎందుకురా..??? నలుగురిలో దీపమై నిలిచేందుకు రా..! అంటూ ఉర్రూతలూగించారు. వేలాది మంది కోసం ప్రాణమిచ్చే వాడు నిజమైన హీరో.. దాస్య శృంఖలాల నుంచి దేశానికి విముక్తి కల్పించిన భగత్ సింగ్, ప్రపంచ విప్లవాన్ని ముందుకు నడిపిన చే గువారా... బడుగు జీవుల కోసం పాటుపడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిజమైన హీరోలని వ్యాఖ్యానించారు.

## ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి: టి. నాగరాజు

విద్యా రంగంతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు అన్నారు. విశ్వవిద్యాలయాల్లో పోస్టులు భర్తీ చేయాలని, రాష్ట్రంలో 1800 పాఠశాలలు ఏకో ఉపాధ్యాయులతో కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 4 వేల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

**ఖమ్మం - మహా:** నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా భారత విద్యార్థి ఫెడరేషన్ అలుపెరుగని పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వీపీ సాను తెలిపారు. బీజేపీ, మోడీకి వ్యతిరేకంగా మాట్లాడిన విద్యార్థి నేతలను విద్యాలయాల నుంచి సస్పెన్షన్ చేస్తుందన్నారు. వేలాది మంది కోసం పోరాడేవాడే నిజమైన హీరో అని సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి అన్నారు. ఖమ్మంలో మూడు రోజులపాటు కొనసాగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం (సీతారాం ఏచూరి నగర్)లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్. మూర్తి అధ్యక్షతన శుక్రవారం ప్రారంభ మయ్యాయి. దీనికి ముందు కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వీపీ సాను మాట్లాడారు. కాశ్మీర్లో పర్యాటకులపై దాడికి భద్రత వైఫల్యమే కారణమని పేర్కొన్నారు. పెహల్ గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చారంటే ఇది పూర్తిగా భద్రత వైఫల్యమేనన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ హెచ్ సీయూ భూముల కాజేస్తున్నారన్నారు. విద్యార్థి సమస్యలపై ప్రశ్నించినందుకు విద్యార్థి నేతలపై దేశద్రోహం కేసు నమోదు చేస్తున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభలో ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ్, విద్యావేత్తలు మువ్వా శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఎఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, తుడుం ప్రవీణ్ పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఖమ్మం నగర వీధుల్లో విద్యార్థులు కదం తొక్కుతూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక జడ్పీ సెంటర్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ వైరా రోడ్ మీదుగా మహాసభల ప్రాంగణం భక్త రామదాసు కళాక్షేత్రం వరకు సాగింది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి జెండా ఆవిష్కరిం చటంతో మహాసభలు ప్రారంభ మయ్యాయి. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. నాగరాజు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.

# చదువుతో ఎదిగిన పూజ

## బ్రెయిన్ స్ట్రోక్‌తో మానవత్వాన్ని వేడుకుంటోంది

### ఆలస్యం ప్రాణాంతకం పూజకు ఇప్పుడే మన చేయూత అవసరం

**వైరా - మహా:** చిన్న వయసులోనే జీవితాన్ని నిలుపుకునేందుకు అక్షరాలతో పోరాడిన యువతి ఇప్పుడు ప్రాణాలను నిలుపుకునేందుకు చికిత్సకు నడుచుకుంటోంది. వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామానికి చెందిన పిడియాల పూజ, ప్రస్తుతం హైదరాబాదులోని అంబేద్కర్ డిగ్రీ కళాశాలలో ప్రైవేట్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తూ జీవన పోరాటం సాగిస్తోంది. నిరుపేద దళిత కుటుంబానికి చెందిన పూజ కొద్ది రోజులుగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతోంది. మెదడులో రక్తం గడ్డకట్టడంతో పరిస్థితి అత్యంత విషమంగా మారింది. ఈనెల 15న ఆమెను హైదరాబాదు యశోద ఆసుపత్రి (హైటెక్ సిటీ)లో అత్యవసరంగా చేర్పించి శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం వెంటిలేటర్ సాయంతో చికిత్స పొందుతోంది. ఆపదదైన తరుణంలో పూజ కుటుంబం ఉన్న భూమిని విక్రయించి, ఇంటి స్థలాన్ని తాకట్టు పెట్టి ఇప్పటివరకు రూ.9.5 లక్షల ఖర్చు చేశారు. ఇంకా వైద్యం కొనసాగించేందుకు భారీగా నిధుల అవసరం ఉంది. ప్రస్తుతం ఖమ్మంలోని శ్రీ సాయి మారుతి హాస్పటల్‌లో పూజ చికిత్స పొందుతోంది. కుటుంబం దయనీయ స్థితిలో ఉంది. సాధారణ ఉపాధి మార్గాలే జీవనాధారం కాగా, ఇలాంటి వైద్య ఖర్చులు మోసే స్థోమత వారికి లేదు. ఈ నేపథ్యంలో పూజ కుటుంబం దాతల సహకారం



కోరుతోంది. మానవత్వంతో ముందుకు వచ్చే వారు ఎవరికైనా, ఆమెకు ప్రాణాధారమైన చికిత్స నిమిత్తం ఆర్థికంగా సహాయం అందించవచ్చు. పూజ ఖాతా వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:

**బ్యాంక్ పేరు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**బ్రాంచ్: వైరా**
IFSC **కోడ్** SBIN**0020167**
**ఖాతా నెంబర్: 42219512668**
PhonePe/GPay **నెంబర్: 8019664524**

ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల దృష్టి అవసరం ఈ ఘటన ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రైవేట్ వైద్య సంస్థలను, సేవా సంస్థలను కూడా స్పందింపజేసేలా ఉండాలి. పూజకు చికిత్స కొనసాగించేలా సహాయ చేయడం మనందరి బాధ్యత. క్షణమైనా ఆలస్యం ఆమె ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవచ్చు. దాతలు ఆసుపత్రిలో పరిస్థితిని పరిశీలించి, నేరుగా సహాయం అందించవచ్చు. పూజ జీవితం కోసం పోరాడుతోంది. ఆమెకు మన చేతులొచ్చినంత సాయం చేయుదాం. ఆమె కలలు నిలవాలని, ఆమె మరల చదువు చెప్పే తరగతుల వద్ద తిరిగి నిలవాలని ప్రార్థిద్దాం... చేతులను కలిపి, హృదయాలను తెరిచి ఆదుకుందాం!

## దేశ ఐక్యతను చాటే సమయం

**దమ్మపేట ,ఏప్రిల్25- మహా :** పహల్గావ్ లో ఉగ్రవాదులు చేసిన దాడిని దేశ ప్రధాని తీవ్రంగా ఖండించారు. ఈ సమయంలో యావత్ భారత దేశం మొత్తం ఐక్యతను చాటాలని పట్టణ కేంద్రంలో పలువురు క్రొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.



వివిధ పార్టీలు ,ప్రజా సంఘాలు , స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో జరిపిన ఈ ర్యాలీ లో ప్రముఖులు మాట్లాడారు. పర్యాటక ప్రాంతంగా పేరొందిన కాశ్మీర్ లో ఇంతటి దారుణమైన పైశాచిక ఘటన చోటుచేసుకోవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సమయంలో మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటిస్తూనే ,మరొక ప్రక్కన దేశ ఐక్యతను చాటి చెప్పాలని యు తకు కొందరు సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నుండి జిసిసి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

## పేకాట ఆడుతూ పట్టుబడ్డ ఐదుగురు వ్యక్తులు

**మహా భద్రాచలం:** భద్రాచలం పట్టణంలోని ఒక ప్రైవేట్ లాడ్జ్ లో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను భద్రాచలం పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టణానికి చెందిన కొందరు ప్రముఖులు కావడం చర్చనీయాంశంగా మారింది. పట్టుబడ్డ వారి వద్దనుండి రు. 10,750 నగదు, 7 సెల్ ఫోన్ లను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు.కాగా పట్టణంలో ఊరు పేరు లేని కొన్ని లాడ్జ్ లు పేకాటకు, వ్యభిచారానికి కేంద్రంగా మారాయు. పోలీసులు నిత్యం తనిఖీలు చేపడితే కట్టడి చేసే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ క్యాండిల్ ర్యాలీ

**మణుగూరు,మహా:** ఏఐసీసీ, టీపీసీసీ, డీసీసీ అధ్యక్షులు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ సెంటర్ లో జమ్మూ కాశ్మీర్ లోని అనంత నాగ్ జిల్లా పెహల్గామ్ లో జరిగిన ఉగ్ర దాడిని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తూ ర్యాలీ నిర్వహించారు.మృతుల ఆత్మ



శాంతించాలి అని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి వారి కుటుంబాలకి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జమ్మూ కాశ్మీర్ అందమైన పర్యాటక ప్రాంతంలో ఇలాంటి ఘటనలు చాలా దురదృష్టకరమని, ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వ పూర్తి బాధ్యత వహించాలని గాయపడిన కుటుంబాలకు మెరుగైన చికిత్స అందించి వారి కుటుంబాలకు ధైర్యాన్ని చేకూర్చాలని అదేవిధంగా ఉగ్రదాడి బాధితులను కేంద్ర ప్రభుత్వం ఆదుకొని వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ఉన్నదని నవీన్ అన్నారు దాడికి బాధ్యులైన వారిని వెంటనే పట్టుకొని ఉరిశిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సైదులు,పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, ఐ ఎన్ టి యూ సి నాయకులు సమా శ్రీనివాస్ రెడ్డి, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పుదాం

**కూసుమంచి, ఏప్రిల్ 25, మహా:** పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జమ్మూకాశ్మీర్లోని పహల్గాం ప్రాంతంలో మంగళవారం పర్యాటకులపై అక్రమంగా కాల్పులు జరిపి అనేక మందిని గాయపర్చటమే కాకుండా 28 మంది భారతీయులను



పొట్టనపెట్టుకొందని, ఈ దాడిని నిరసిస్తూ చేగొమ్మ గ్రామంలో ప్రజలు శాంతియుతంగా జాతీయజెండాలు చేతబట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ శుక్రవారం కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు, గాయపడిన వారికీ అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇలాంటి సమయంలోనే మనమంతా ఐక్యంగా వ్యవహారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వున్న బాబు, బొల్లం వీరబాబు, తాటికొండ వినయ్, ఆత్మకూరి విరభద్రం, మహ్మద్ ఇబ్రహీం, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితా పరిశీలన

**దమ్మపేట ,ఏప్రిల్25-మహా :** మండలంలో జోరుగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితా ను నేరుగా పరిశీలించేందుకు జిల్లా ముఖ్య కార్యనిర్వాహణ అధికారి నాగలక్ష్మీ శుక్రవారం మండలంలో పర్యటించారు. మండలంలో అర్హులైన వారిని గుర్తించడానికి ముగ్గురు ప్రత్యేక అధికారులను ఇప్పటి కే జిల్లా యంత్రాంగం నియమించారు. వారిలో అల్లిపల్లి పంచాయతీ ప్రత్యేక అధికారి గా పంచాయతీ రాజ్ ఏఇ జంకీలాల్ ను నియమించారు. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కు అర్హులను గుర్తించే సమయంలో సి.ఇ.వో నాగలక్ష్మి తో పాటుగా యంపిడివో రవీంద్ర రెడ్డి ,అల్లిపల్లి కార్యదర్శి జె.మురళీ పాల్గొన్నారు. అనంతరం మండల కార్యాలయంలో నిర్మాణ మవుతున్న ఇందిరమ్మ నమూనా ఇంటిని ఆమె పరిశీలించారు.

## పహల్గాంలో సందర్శకుల మీద దాడి అమానవీయం

**మధిర ఏప్రిల్ 25 మహా:** జమ్మూకాశ్మీర్ లో పహ్లాగావ్ లో టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేసి 27 మందిని హత్య చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదులు దాడి చేసి పర్యాటకులను హత్య చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఇలాంటి సంఘటనలు చాలా దురదృష్టకరమని అన్నారు. ఇలాంటి సంఘటనలను దేశం యావత్తు ఖండించాలని ఇది అత్యంత అమానుష చర్య అని ఆయన అన్నారు. ఇలాంటి



దుశ్చర్యలు మరలా పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచించారు మరణించిన మృతుల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మహా పత్రిక
ANN తెలుగు

## సింగరేణి విశ్రాంత ఉద్యోగి నాగరాజు మానవత్వం

**మణుగూరు, మహా:** మానవత్వం పరిమళించిన వేళ మతిస్థిమితం లేని ఒక అభాగ్యురాలు మిట్టమధ్యాహ్నం తీవ్రమైన ఎండలో నేడు అంబేద్కర్ సెంటర్ దగ్గర ఎండవేడికి తట్టుకోలేక ఆకలి ఆకలి అంటూ పాదచారు లను ప్రాధేయ పడుతుంటే మణుగూరు సింగరేణి కొండాపురం సి ఎస్ పి విశ్రాంత ఉద్యోగి నాగరాజు మానవత్వాన్ని ప్రదర్శించి మతిస్థిమితం లేని అభాగ్యురాలకు టిఫిన్ మరియు బిస్కెట్లు కొనిచ్చి ఆకలి తీర్చారు. దానికి ప్రతిఫలంగా మతి లేని యువతి కడుపు నిండిన తర్వాత ఏడ్చుకుంటూ నాగరాజు కాళ్లపై పడడం అక్కడ చూస్తున్న వారి మనసులు కరిగాయి. ఈ సందర్భంగా పలువురు నాగరాజును అభినందించారు.



# ప్రతీ ఏటా వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తాం

## గురుదేవ్ విద్యాలయం కరస్పాండెంట్ గిరి ప్రసాద్





**చర్ల, మహా:** గురుదేవ్ విద్యాలయం లో ఆవిష్కార్ పేరిట వేసవి శిక్షణా శిబిరం శుక్రవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణా ఆర్చరీ అసోసియేషన్ ట్రెజరర్, మార్గదర్శకుడు పుట్ట శంకరయ్య , కోచ్ కె.నాగేంద్రబాబు (హైదరాబాద్), టేబుల్ టెన్నిస్ మార్గదర్శకులు, ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ వి.వి.ఎన్ మూర్తి,కోచ్ కుమారి జి.సిరి , భవిష్య మెడికల్ అకాడమీ సంస్థాపకులు రామిరెడ్డి , నేషనల్ వాలీబాల్ కోచ్ పి సుధాకర్ , ఖో ఖో కోచ్ ఐ.రాజ్ కుమార్ , ఫ్లూట్ విద్వాంసులు ఎల్లమందల రామకృష్ణ , ఫిజికల్ డైరెక్టర్స్ పాల్గొన్నారు. ముందుగా తెలంగాణా ఆర్చరీ అసోసియేషన్ ట్రెజరర్ , మార్గదర్శకుడు పుట్ట శంకరయ్య , ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ వి.వి.ఎన్ మూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టేబుల్ టెన్నిస్ జాతీయ స్థాయి క్రీడాకారుడు, చలపతి కుమారుడు జ్వలిత్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్కరించి, అభినందించారు. అనంతరం పుట్టా శంకరయ్య మాట్లాడుతూ వైజాగ్ లో అత్యవసర సమావేశం ఉన్నను ఆర్చరీ పట్ల మన గురుదేవ్ విద్యాలయంలో చూపిస్తున్న శ్రద్ధకు వచ్చానని తెలిపారు. మారుమూల ప్రాంతాలలో రూట్స్ ఉంటాయని కానీ పట్టణాలలో వనరులు ఎక్కువగా ఉండటం వల్ల మారుమూల ప్రాంతాలలో వారు క్రీడలలో రాణించలేక పోతున్నారని తెలిపారు. కానీ నిరంతర కృషి వల్ల ఏదైనా సాధ్యమే అని ఫలితం తప్పక లభిస్తుందని తెలిపారు. ఇదేవిధంగా గురుదేవ్ స్కూల్లో ఈ క్రీడా స్ఫూర్తిని మూడు సంవత్సరాల పాటు కొనసాగించి 30 మందితో టీం ను తయారుచేయమని ప్రోత్సహించారు. అలా తయారుచేస్తే జాతీయస్థాయి క్రీడాకారులతో గురుదేవ్ స్కూల్ ని విజిట్ చేసేలా చేస్తానని తెలిపారు. వి.వి.ఎస్ మూర్తి మాట్లాడుతూ గురుదేవ్ స్కూల్ కి రావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని కేవలం చదువులు, ర్యాంకులు మాత్రమే చూస్తున్నటువంటి ప్రస్తుత కార్పొరేట్ విద్యా వ్యవస్థలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచేలా తీసుకున్న ఈ నిర్ణయం ఈ విధంగా సమ్మర్ క్యాంప్ నిర్వహించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.ఈ పాఠశాల నుండి తప్పకుండా టేబుల్ టెన్నిస్ లో జాతీయస్థాయికి తీసుకు వెళ్లే లాగా క్రీడాకారులను తయారు చేస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లా భవిష్య మెడికల్ అకాడమీ సంస్థాపకుడు రామిరెడ్డి మాట్లాడుతూ ఆవిష్కార్ సమ్మర్ క్యాంపు పిల్లలలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా గురుదేవ్ స్కూల్ తీసుకున్న ఈ నిర్ణయం ఇంకో పది మందికి ప్రేరణ కలిగిస్తుందని ఇది ఎంతో సంతోషాన్ని ఇచ్చే అంశమని తెలియజేశారు. తరువాత ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి. ప్రసాద్ మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి ఇంతమంది పెద్దలు వచ్చి , తమ విలువైన సమయాన్ని కేటాయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆవిష్కార్ సమ్మర్ క్యాంప్ ఇకపై ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని , అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం.వి సుబ్రహ్మణ్యం, జి.శ్రీనివాస్ , ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చింతకాని మండలంలో డొంక రోడ్డులో పైపులు ఉన్న రైతులు జాగ్రత్తలు పాటించాలి: డిఈ కెవికె శ్రీనివాస్



**చింతకాని, ఏప్రిల్ 25(మహా):** చింతకాని మండలంలోని పలు గ్రామాలలో ప్రస్తుతం డొంక రోడ్లను బీటీ రోడ్లుగా మారుస్తూ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో, వ్యవసాయ అవసరాల నిమిత్తం రోడ్ల కింద వేసిన వాటర్ పైపులలో ఎక్కడైనా లీకేజీలు ఉన్నట్లయితే, సంబంధిత రైతులు తక్షణమే వాటిని మరమ్మత్తు చేయవలసిందిగా పంచాయతీరాజ్ డి ఈ కేవీకే శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. బీటీ రోడ్డు నిర్మాణం పూర్తైన తర్వాత పైపులలో లీకేజీలు తలెత్తిన పరిస్థితిలో, ఆ పైపులను తొలగించాల్సిన అవసరం ఏర్పడుతుందని కాబట్టి, రైతులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకొని పైపుల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయగలరని డీఈ కోరారు..

## భారత్ సమ్మిట్ - 2025లో పాల్గొన్న ఖమ్మం ఎంపీ



**ఖమ్మం - మహా:** హైదరాబాదులోని హైటెక్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ), నోవాటెల్ వేదికగా శుక్రవారం పెట్టుబడులు, న్యాయం, ప్రపంచ శాంతి, అహింస అనే మహత్తర లక్ష్యాలతో ప్రతిష్టాత్మక భారత్ సమ్మిట్ %–% 2025 ఘనంగా ప్రారంభమైనది. ఈ అంతర్జాతీయ సదస్సుకు 100కు పైగా దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ సమ్మిట్‌కు విచ్చేసిన వివిధ దేశాల ప్రతినిధులకు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా అపూర్వ స్వాగతం పలకడం జరిగింది. ఫ్రాటర్నిటీ హాల్లో కొత్త బహుపక్షవాదం చర్చవేదికకు మాజీ కేంద్ర మంత్రివర్యులు యం. యం. పల్లంరాజు మెంటర్ గా వ్యవహరించారు. ఈ చర్చలో ముఖ్యంగా అమెరికా, జపాన్, హంగేరి, కెమెరాన్, నెదర్లాండ్ దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ చర్చ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు హోస్ట్ గా వ్యవహరించారు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి వందన సమర్పణ చేశారు. ఈ చర్చ కార్యక్రమానికి వివిధ దేశాల నుండి 100 మంది పైగా ప్రతినిధులు మరియు ఆశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.